క్లుప్తంగా

మాతాశిశు మరణాలు నివారించాలి

మద్దికెర: ప్రసవ సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారిణి శ్రీలక్ష్మి సూచించారు. గురువారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 55 మంది గర్భవతులను పరీక్షించి వారికి కావలసిన మందులు, ల్యాబ్ పరీక్షలు చేసి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యురాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యశాలల్లో అన్ని సౌకర్యా లు కల్పించిందని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లడం వల్ల వ్యయ ప్రయాసలు తప్పవన్నారు. సీహెచ్ఓ నిరంజన్‌బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్‌బాషా, సూపర్‌వైజర్లు, కృష్ణమ్మ, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్ద అన్నదానం

ఎమ్మిగనూరుటౌన్: పట్టణానికి చెందిన పొబ్బారి శంకరయ్య వర్ధంతి సందర్భంగా మార్నింగ్ ఫన్నీ క్లబ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 600 మంది గర్భిణులు, బాలింతలు, రోగులు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. నిర్వాహకులు నందిపైపుల డీలర్లు నాగరాజు, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలన్నారు. మాజీ కౌన్సిలర్ కలీ ముల్లా, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజన సదుపాయం

పత్తికొండ రూరల్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి గురువారం స్కానింగ్ పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు, వారి వెంట వచ్చిన సహాయకులు 290 మందికి వైఎస్సార్‌సీపీ నాయకుడు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి భోజన సదుపాయం కల్పించారు. గైనకాలజిస్టు కల్పన చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీటీసీ దేవరగట్టు లక్ష్మి, అనిత, నెనావత్ సరోజ, వార్డు మెంబర్లు బోడాసావిత్రి, లైట్ నాగరాజు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎమ్మిగనూరుటౌన్: కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో ఈ నెల 11న జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ టెన్నిస్ బాల్ పోటీలకు స్థానిక ఎంఎస్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. 14సంవత్సరాల్లోపు బాలికల విభాగంలో కె.సువర్ణ, 17 ఏళ్లలోపు బాలికల విభాగంలో బి.నందిని ఎంపికై నట్లు పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి గురువారం తెలిపారు.

తుగ్గలి: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తుగ్గలి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చందూనాయక్ గురువారం తెలిపారు. 10వ తరగతి చదువుతున్న అభిషేక్, మానస అండర్-17 విభాగం, అండర్-14 విభాగంలో పవిత్ర ఆత్మకూరు కోచింగ్ క్యాంపులో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. వీరు కాకినాడ, చిత్తూరు జిల్లాలో నిర్వహించే స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

దీక్ష విరమణ

దేవనకొండ: గుండ్లకొండ వద్ద స్లూయిజ్ గేటు ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవనకొండలో చేపట్టిన 30 గంటల నిరవధిక దీక్షను గురువారం విరమించారు. దీక్షకు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ప్రజాప్రతినిధులు సమస్యను జిల్లా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు దీక్ష విరమించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

కృష్ణగిరి: గ్రామాల్లో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎస్‌హెచ్ ఎర్రగుడి గ్రామంలో రూ.41.10 లక్షలతో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు పథకానికి గురువారం ఆయన సర్పంచ్ గిరిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరి, నాయకుడు రాజశేఖర్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. నెల రోజుల్లో ఈ పనులు పూర్తి చేసి గ్రామంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో రూ.రెండున్నర కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతోపాటు గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలు, నాడు-నేడు కింద పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు.నాయకులు నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

హొళగుంద: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని పరిశుభ్రతను కాపాడాలని హొళగుంద గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ అన్నారు. గురువారం స్థానిక సచివాలయంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి అర్జీలు తీసుకోవాలని వలంటీర్లకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చును ప్రభుత్వాలే భరిస్తాయని వివరించారు.

బీమా తక్షణ సాయం అందజేత

చిప్పగిరి: మండలంలోని నంచర్ల గ్రామంలో వంచేటి చిన్న సుంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా మంజూరైంది. ఈ మేరకు గురువారం బీమా తక్షణ సాయం కింద మంజూరైన రూ.10 వేలను అధికారులు ఆ కుటుంబ సభ్యులకు అందించారు. వారు మాట్లాడుతూ.. మిగతా మొత్తం త్వరలో నామినీ బ్యాంకు ఖాతాలో జమవుతుందని చెప్పారు. వైస్ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ భీమ, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.



గోనెగండ్లలో మాట్లాడుతున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి



హాలహర్విలో ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్న గుమ్మనూరు నారాయణస్వామి



ఎమ్మిగనూరు 19వ వార్డులో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్



తుగ్గలిలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నందవరంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మండలాధ్యక్షుడు శివారెడ్డిగౌడ్ తదితరులు

సంక్షేమ పాలనకు పట్టం కడదాం

- జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి
- నాలుగున్నరేళ్లలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కృష్ణగిరి: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. కృష్ణగిరిలో గురువారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ సీఎం జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అక్కడినుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోల అమలు తీరుపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారు చెప్పిన సమాధానాలతో రశీదులను అందజేశారు. 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు 600 హామీలు ఇచ్చి అందులో 20 శాతం కూడా ఐదేళ్లలో అమలుచేయలేదన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో ఆయనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. 2019లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను సీఎం అయ్యాక 99 శాతం అమలు చేసి చూపించారన్నారు. కరోనాతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా ఎక్కడ సంక్షేమ పథకాలు ఆపలేదని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం జగనన్నకు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధిలో మేటీగా నిలబెడతారన్నారు. ఈసారి కూడా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి ప్రజలను బురిడీ కొట్టించేందుకు అమలు కానీ హామీలు ఇవ్వడానికి సిద్ధమయ్యారని, వారి కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేఈ సుభాషిణి, ఎంపీటీసీ అంకాల మహేశ్వరి, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

గోనెగండ్ల: పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని అధికారంలోకి వచ్చాక హామీలన్నీ నేరవేర్చడం ద్వారా సంక్షేమ రథ సారథిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోనెగండ్ల గ్రామ సచివాలయం-1లో 'వై ఏపీ నీడ్స్ సీఎం జగన్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో గోనెగండ్ల గ్రామ సచివాలయం-1 పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.23,99,35,646 నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమచేసినట్లు వివరించారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, నాయకులు బందెనవాజ్, భాస్కర్ రెడ్డి, దొరబాబు, ఈఓఆర్డీ నాగేష్, సర్పంచ్ హైమవతి పాల్గొన్నారు.

హాలహర్వి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిద్దామని పార్టీ నాయకుడు గుమ్మనూరు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల కన్వీనర్ భీమప్పచౌదరి ఆధ్వర్యంలో హాలహర్విలో 'ఏపీకి జగనే ఎందుకు మళ్లీ సీఎం కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.జనార్దన్‌నాయుడు, డీఎల్‌డీఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఆంతోనీ, తహసీల్దార్ మల్లికార్జున, జెడ్పీటీసీ లింగప్ప, ఎంపీపీ నెట్టికంటమ్మ, వైస్ ఎంపీపీ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణగిరి సచివాలయంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మిగనూరుటౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగించేందుకు మళ్లీ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, పార్టీ అధికార ప్రతినిధి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 19వ వార్డు సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సూచించే బోర్డును వారు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో 19 వార్డు పరిధిలో లబ్ధిదారులకు రూ.23 కోట్లు అందించినట్లు వివరించారు. పట్టణ జేసీఎస్ కన్వీనర్ బంగిశ్రీరాం, వార్డుకౌన్సిలర్ రామాంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నందవరం: స్థానిక గ్రామ సచివాలయం-1లో సంక్షేమ వివరాల బోర్డును వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శివారెడ్డిగౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం-1 పరిధిలో గడిచిన నాలుగున్నర ఏళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.24.36 కోట్లు అందించినట్లు వివరించారు. ఆయా పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయన్నారు. అనంతరం జేసీఎస్ మండల కన్వీనర్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, గ్రామ సర్పంచులు తోట సావిత్రి, విరుపాక్షిరెడ్డి, ఎంపీడీఓ దశరథ రామయ్య, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు: ఆలూరు సచివాలయం-1లో ఎంపీపీ రంగమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు అందించిన పథకాలను అధికారులు వివరించారు. వైస్ ఎంపీపీలు నాగవేణి, శ్రీరాములు, మండల కన్వీనర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: తుగ్గలి గ్రామ సచివాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు నాగేష్, సేవాదల్ జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు తదితరులు ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం దివంగత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఎంపీడీఓ సావిత్రి, నాయకులు రామచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, నాగభూషణ రెడ్డి, చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండటౌన్: ప్రజా సంక్షేమం నిరంతరాయంగా కొనసాగాలంటే ఏపీ సీఎంగా జగనన్న మళ్లీ రావాలని ఎంపీపీ ఎం.నారాయణదాసు, మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి సి.శ్రీరంగడు అన్నారు. పత్తికొండలో గ్రామసచివాలయం-1లో 'వై ఏపీ నీడ్స్ సీఎం జగన్' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. తరువాత కాలనీలోకి వెళ్లి స్థానిక ప్రజలతో కలసి వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ కొమ్ముదీపిక, మాజీ సర్పంచ్ సోమశేఖర్, ఎంపీడీఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి: స్థానిక సచివాలయం-1లో సంక్షేమ పథకాల బోర్డును సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాణెమ్మ మాట్లాడుతూ ఆస్పరి సచివాలయం-1 పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.23,98,74,590 మొత్తాన్ని లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేడీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, మండల సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన, సీఈఓ అశోక్, ఈఓఆర్డీ సూర్య నరసింహారెడ్డి, ఏంఈఓ రాజేంద్రప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, బసవరాజు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



ఆస్పరిలో సంక్షేమ వివరాల బోర్డును అవిష్కరిస్తున్న సర్పంచ్ మూలింటి రాధమ్మ



ఆలూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న దృశ్యం



ఆస్పరిలో వైఎస్సార్‌సీపీ జెండాను అవిష్కరిస్తున్న ఆపార్టీ మండల కన్వీనర్ పెద్దయ్య



పత్తికొండలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బ్యాంకు అభివృద్ధికి కృషి చేయండి

ఎమ్మిగనూరుటౌన్: పాలకవర్గంతో పాటు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి టౌన్‌బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సూచించారు. టౌన్ బ్యాంక్ పాలకవర్గ గడువును మరో ఆరు నెలల పాటు పొడిగించడంతో గురువారం బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్, డైరెక్టర్లు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో, మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టౌన్ బ్యాంక్ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని, ఖాతాదారులకు మెరుగైన సేవలదించాలని సూచించారు.



ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని సన్మానిస్తున్న టౌన్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు

ఉచితంగా న్యాయ సేవలు

ఎమ్మిగనూరుటౌన్: మండల న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయసేవలు అందించనున్నట్లు స్థానిక జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి గురుఅరవింద్ పేర్కొన్నారు. లీగల్ సర్వీసెస్ డే పురస్కరించుకొని గురువారం గోనెగండ్ల రోడ్డులోని ఇటుకల బట్టీల్లో పనిచేసే కూలీలతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ వర్తించే హక్కులు, చట్టాల గురించి వివరించారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి మురళీకృష్ణ, న్యాయవాదులు లింగమూర్తి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి గురుఅరవింద్

సంక్షేమ పాలనను ఆశీర్వదించండి

గోనెగండ్ల: అన్ని వర్గాలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లోనూ అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం గోనెగండ్లలోని 6వ వార్డులో 8వ రోజు, అలాగే సాయంత్రం ఎర్రబాడు గ్రామంలో అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. అనంతరం గోనెగండ్లలోని కురువపేటలో కూలీ పనులకు వెళుతున్న మహిళలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరాతీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమల్లో మహిళలకే పెద్దపీట వేస్తున్నారని, అర్హత కలిగిన వారందరికీ ఇంటివద్దకే అందిస్తున్నట్లు వివరించారు. గత టీడీపీ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసగించారని ఆరోపించారు. టీడీపీ నేతలు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కన్వీనర్ దొరబాబు, ఎర్రబాడు సర్పంచ్ అరుణజ్యోతమ్మ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

పంట నష్టపరిహారానికి ప్రతిపాదనలు

గోనెగండ్ల: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 44 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగుకాగా వర్షాభావ పరిస్థితుల వల్ల 33 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు ఏఓ హేమలత తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ టి.నసురుద్దీన్ అధ్యక్షతన, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఏఓ హేమలత మాట్లాడుతూ.. మండలం నుంచి రూ.11.48 కోట్ల మేర పంట నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర సర్వే ప్రారంభించిందని మండలంలో 8 గ్రామాల్లో సర్వే పూర్తికాగా మరో 8 గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ ఎంపీఈఓ జగదీష్ మాట్లాడుతూ.. పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, ఐదెకరాల లోపు పొలం కలిగిన ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. మిగత వారికి సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. ఎంఈఓ రామాంజినేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస రెడ్డి తమ శాఖల ప్రగతిని వివరించారు. ఇరిగేషన్ ఏఈ ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ఈనెల 25వ తేదీ వరకు ఎల్లెల్సీకి నీటి విడుదల కొనసాగుతుందని, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు గుర్తించిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, హౌసింగ్ డీఈ ప్రసాద్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

గ్రామాలకు సచివాలయాలే పట్టుగొమ్మలు

కృష్ణగిరి: గ్రామాలకు సచివాలయాలే పట్టుగొమ్మలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. కృష్ణగిరిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను గురువారం ఆమె వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి, ఎంపీటీసీ అంకాల మహాలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో దాదాపు రూ.కోటి నిధులతో ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రజల వద్దకే పాలన, సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు పనులు కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుటూ తిరగాల్సి వచ్చేదని, జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పథకాలు అందేవన్నారు. తమ ప్రభుత్వం అర్హత ఉంటే వలంటీర్ల ద్వారా ఇళ్ల వద్దకే పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను కేవలం నాలుగున్నరేళ్లలో పరిష్కరించి, గ్రామ గ్రామాన అభివృద్ధి చేసి చూపామని, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల అమలుతో ఆర్థిక భరోసా కల్పించి, సౌకర్యాలు పెంచి సంక్షేమం సాధించామన్నారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ విశ్వమోహన్, పీఆర్ ఏఈ అబ్దుల్‌వహీద్, ఏఓ వెంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ షాలు మియా, సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణగిరిలో గ్రామ సచివాలయ శిలాఫలకాన్ని అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

బాల్య వివాహాలను అరికట్టాలి

గోనెగండ్ల: బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపీపీ టీ.నసురుద్దీన్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనం నందు కర్నూలు నవయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయరాదన్నారు. చేస్తే ఎన్నో అనర్థాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం అధికారులు బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేశారు. హౌసింగ్ డీఈ ప్రసాద్, కమ్యూనిటి సోషల్ వర్కర్లు, ఎం.రాఘవేంద్ర, ఎల్. మునీర్ అహమ్మద్, ఈఓఆర్డీ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు తరలింపు



కంటి ఆపరేషన్ నిమిత్తం కర్నూలుకు తరలిస్తున్న దృశ్యం

పత్తికొండ రూరల్: ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా మండలంలో కంటి వెలుగు పరీక్షలు పూర్తి చేసుకున్న 28 మందిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక బస్సు ద్వారా డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ నాగాంబిక, ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ వెంకటేష్‌నాయక్‌లు గురువారం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. సూపర్‌వైజర్ రవికుమార్, ఏఎస్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పత్తికొండ రూరల్: పత్తికొండలోని 15, 16, 17 వార్డుల వారి కోసం సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను వైఎస్సార్‌సీపీ నాయకుడు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రోజుకు 40 లీటర్ల మంచినీటిని ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. రిటైర్డు ఎంఈఓ సుశీలమ్మ, ఎంపీటీసీ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

మద్దికెర: మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరాలతో బోర్డులను గ్రామ సచివాలయాల వద్ద ప్రదర్శించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి గురువారం తెలిపారు. మండలానికి నోడల్ అధికారిగా ఈఓఆర్డీ మద్దిలేటి స్వామిని కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుంచి ఈ నెల 23వ తేదీ వరకు సంక్షేమ పథకాలు వివరాల బోర్డులను గ్రామ సచివాలయాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 10వ తేదీన మద్దికెర-2, 14న మద్దికెర-3, 15న మద్దికెర-4, 16న పెరవలి, 17న బసినేపల్లి, 20న బురుజుల, 21న హంప, 22న ఎం.అగ్రహారం, 23న మద్దికెర-1 మధ్యాహ్నం 3 గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు.

సజావుగా మండల సమావేశం

దేవనకొండ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరీదేవి అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాగింది. పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు శాంతించారు. మండలంలో తాగునీటి సమస్య, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. సమావేశానికి వైద్య, బీసీ సంక్షేమ అధికారులు గైర్హాజరయ్యారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఆలూరు: విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా ట్రెజరీ అధికారి బి.రామచంద్రరావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో గురువారం ఆలూరు నియోజకవర్గ రిటైర్డు ఉద్యోగుల సంఘం యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణ సమక్షంలో విశ్రాంత ఉద్యోగులు సమావేశమయ్యారు. జిల్లా ట్రెజరీ అధికారి బి.రామచంద్రరావు, జిల్లా ఎస్టీఓ అంజాద్‌బాషా, ఆలూరు ఎస్టీఓ శ్రీనివాసులు, సీసీ వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.రామచంద్రరావు మాట్లాడుతూ.. రిటైర్డు ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సకాలంలో అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పెన్షనర్లకు 1/1/2024 నుంచి 29/2/2024 మధ్య లైఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్ ద్వారా మంజూరు చేయాలని, జీవన్ ప్రమాన్ యాప్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని, తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పెన్షనర్లు అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ యూనియన్‌నాయకులు మురళీస్వామి, గోవిందప్ప, గంగాధర్‌రెడ్డి, పీఈటీ వీరభద్రగౌడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ట్రెజరీ అధికారి బి.రామచంద్రరావును పూలమాలలతో సన్మానించారు.



జిల్లా ట్రెజరీ అధికారి బి.రామచంద్రరావును సన్మానిస్తున్న రిటైర్డు ఉద్యోగులు

న్యాయసేవలు అందరికీ అందాలి

పత్తికొండటౌన్: న్యాయసేవలు అందరికీ అందాలని జూనియర్ సివిల్‌జడ్జి వి.దివ్య అన్నారు. గురువారం పత్తికొండలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు చట్టాల గురించి తెలియకపోవడం వల్ల తమ హక్కులను పొందలేకపోతున్నారన్నారు. చట్టాలపై వారికి కనీస అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎంపీడీఓ కవిత, ఉపాధిహామీ ఏపీఓ వెంకటేశ్వర్లు, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.